
# ఇల్లందకుంట బిఆర్ఎస్ కంచుకోట హుజురాబాద్ అభివృద్ధి వందల కోట్లతో కేసీఆర్ కృషి ఫలితం





- కౌశిక్ రెడ్డి

**సామాన్యుడి అస్త్రం ఇల్లంతకుంట:** హుజురాబాద్ నియోజకవర్గానికి వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసినది ముమ్మాటికీ మాజీ ముఖ్యమంత్రి కేసీఆరేనని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. ఆదివారం ఇల్లందకుంట మండలంలో బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత కేసీఆర్ రైతును రాజుగా చేయాలనే తపనతో రైతులను గుండెల్లో పెట్టుకొని పలు సంక్షేమ పథకాలు అమలు చేశారని గుర్తు చేశారు. "హుజురాబాద్ నియోజకవర్గానికి కెసిఆర్ వందల కోట్లు వెచ్చించి అభివృద్ధి చేశాడు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఒక్క తట్టెడు మన్ను కూడా పోయలేదు" అని ఆయన విమర్శించారు. రైతుల సమస్యలపై మాట్లాడుతూ "24 గంటల కరెంటు ఇవ్వడం లేదు, రుణమాఫీ పూర్తి కాలేదు, రైతుబంధురైతు బీమా పథకాల విషయంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తోంది" అని అన్నారు. రాబోయే ఎంపీటీసీ, జెడ్పిటిసి, మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈనెల 9వ తేదీ నుంచి నామినేషన్ ప్రక్రియ మొదలుపెడతామని తెలిపారు. "ప్రతి గ్రామం నుంచి బిఆర్ఎస్ సైనికులంతా ఐక్యంగా ఒకే అభ్యర్థిని సూచించి గెలిపించాలి" అని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ కొంరెల్లి, మాజీ ఎంఎంపీ పావని వెంకటేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ రామస్వామి, సీనియర్ నాయకులు చొక్కా రంజిత్ గణపతి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# బిజెపి జెండా ఎగరేయడానికి సిద్ధమైన ఇల్లందకుంట మండలం

**సామాన్యుడి అస్త్రం ఇల్లందకుంట:** స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇల్లందకుంట మండలంలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరేస్తామని మండల బిజెపి అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి అన్నారు మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పీటీసీ ప్రభారీ ఆకుల రాజేందర్ హాజరయ్యారు ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించడం లక్ష్యంగా ప్రతి కార్యకర్త అహర్నిశలు కృషి చేయాలి. ప్రజలు ఇప్పటికే బిజెపి అభ్యర్థులను గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారు. మనం మరింత శ్రమించి ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవాలి అన్నారు. అదేవిధంగా ఆయన ఇల్లందకుంట మండలంలో అధిక సంఖ్యలో ఎంపీటీసీ స్థానాలు, జడ్పీటీసీ స్థానాన్ని గెలుచుకొని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎంపీ ఈటెల రాజేందర్ విజయ కానుక అందించాలి అని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పుల రమేష్, కంకణాల రవీందర్ రెడ్డి, నల్ల లింగారెడ్డి, కొత్త శ్రీనివాస్, కంకణాల సురేందర్ రెడ్డి, అబ్బిడి తిరుపతి రెడ్డి, ఇంగ్లే ప్రభాకర్, అంతం ఎల్లారెడ్డి, మట్ట పవన్ రెడ్డి, తాళ్ల పాపిరెడ్డి, ఉప్పు



దుర్గయ్య, జంగం సమ్మయ్య, జోడు సంపత్, బండి రమేష్, ఇంగ్లే రమేష్, పలకల కిషన్ రెడ్డి, గురుకుంట్ల సంజీవ్, జలపతి శ్రీధర్, చదువు సాయిరెడ్డి, గొర్రె ఓదెలు, తిప్పరబోయిన సమ్మయ్య, రాముల రమేష్, మద్దూరి మల్లేష్, ఏనుగు సురేందర్ రెడ్డి, రాజా అంఖుషవాలి, మొత్కూరి మహేష్, రవీందర్, రాయమల్లు, స్వామి దాస్, మాదాసు మొగిలి, శానబోయిన శ్రీనివాస్, రామ్ శివ, రవి తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## అకాల వర్షంతో... అపార నష్టం





**సామాన్య అస్త్రం వైరా :** జూలూరుపాడు మండలంలోని బోజా తండా పంచాయతీ పరిషత్ ప్రాంతాల్లో వెనుక తండా పాపకొల్లు రైతుల పంట పొలాలు సుమారుగా 100 నుండి 150 ఎకరాలు నిన్న వచ్చినా అకాల వర్షానికి పత్తి పంట చేతికి వచ్చే సమయానికి రైతులు సుమారుగా ఎకరానికి బ్రతికి 50 నుండి 60,000 పెట్టుబడి పెట్టి పంట చేతికొచ్చే సమయానికి వర్షానికి కొట్టక పోయి రైతుల్ని తీవ్రంగా నష్టపరిచింది ఈ పంటలను గ్రామ రైతులతో కలిసి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి యాసా నరేష్ పరిశీలించి నష్టపోయిన రైతుల్ని ఆదుకోవాలని తక్షణమే అధికారులు పంట నష్టాన్ని అంచనా వేయాలని ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గతంలో ఎన్నడు 30 సంవత్సరాల కాలం నుండి ఎంతవరకు ఈ వరదలు ఎప్పుడు రాలేదని ఈ వర్షం రైతుల జీవితాల్లో విషాదాన్ని మిగిల్చిందని పెట్టిన పెట్టుబడి చేతికొచ్చే సమయానికి వర్షం వచ్చి మొత్తం పంటను కొట్టుకుపోయిందని అలాగే చేలలోనే ఉన్నటువంటి తైవాన్ పంపులు మందు కట్టలు మోటర్లు పైపులు కొట్టుకుపోయాయని ఈ వరదకు రైతుల బరి గుడ్లు రెండు చనిపోయాయని ఆయన అన్నారు కావున నియోజకవర్గ ఎమ్మెల్యే కొట్టుకుపోయిన పంటలను పరిశీలించాలని ప్రభుత్వం నుండి రైతులకు నష్టపరిహారం అందించేలా కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతులు ధర్మసత్ రాంబాబు ధర్మ మాలోత్ స్వామి జాటోత్ బాలు ధర్మసత్ వెంకట్రావు పంటలు కొట్టుకుపోయిన రైతులు పాల్గొన్నారు

## పద్మశాలి సంఘం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

.తలకొక్కుల. రాజు ఎన్నికల పరిశీలకులు



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పద్మశాలి సంఘం ఎన్నికలు నోటిఫికేషన్ విడుదల ఎన్నికల పరిశీలకులు తలకుక్కల రాజు విడుదల చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తేదీ 5 .10 .25 ఆదివారం రోజున ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహం సమీపంలో గల పద్మశాలి ఫంక్షన్ హాల్ వద్ద ఉదయము 11:00 గంటలకు గజ్వేల్ బిప్రజ్ఞాపూర్ పద్మశాలి సంఘం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందన్నారు. తేదీ 7. 10 .25 రోజున నుండి 8.10.2025 రోజున ఉదయం 10 :00 నుండి సాయంత్రం5:00 గంటల వరకు నామినేషన్ స్వీకరిస్తామన్నారు. తేదీ 9 .10.25 నామినేషన్ పరిశీలన చేయడం జరుగుతుందన్నారు. తేదీ10.10.25 నామినేషన్ ఉపసంహరణ జరుగుతుందని తేదీ 11. 10. 25 రోజున ఉదయం 11: 00 గంటలకు నామినేషన్ వేసిన అభ్యర్థులకే ఎలక్షన్ కమిటీ సమావేశం ఏర్పాటు చేయబడింది అన్నారు. సాయంత్రం 6:00 గంటలకు ,తుది జాబితా ప్రకటన. తేదీ 13. 10.25 సాయంత్రం 6:00 గంటలకు డమ్మీ బ్యాలెట్ పేపర్ విడుదల. తేదీ 19. 10. 25 ఆదివారం రోజున ఉదయం 8 గంటల నుండి3:00 గంటల వరకు పోలింగ్ జరుపబడును 4:00 గంటలకు ఓట్ల లెక్కింపు జరుగును. సాయంత్రం 5 :00గంటల గెలిచిన అభ్యర్థుల ప్రకటన చేయబడును. 5:30 నిమిషములకు గెలిచిన అభ్యర్థులచే ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఉంటుందని ఎన్నికల పరిశీలకులు తలకుక్కల రాజుగారు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ఎన్నికల కమిటీ సభ్యులు పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు దేవులపల్లి రాజారామ్ రాష్ట్ర కార్యదర్శి స్వర్గం రాజేశం, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ మాజీ అధ్యక్షులు గాడి పల్లి శ్రీనివాస్ , సిద్దిపేట జిల్లా పద్మశాలి యువజన సంగం అధ్యక్షులు గాడిపల్లి అనూప్, ఎన్నికల కమిటీ సభ్యులు తలకొక్కుల దేవదాస్,చంద్రం సార్ పెంటయ్య, కృష్ణ, యువజన సంఘం అధ్యక్షులు తలకొక్కుల ప్రేమ్ కుమార్ పద్మశాలి రాష్ట్ర నాయకులు రాజేశం, పద్మశాలి జిల్లా ప్రచార కార్యదర్శి గాడిపల్లి బలరాం, తుమ్మ నరసింహులు గాడిపల్లి విజయ్ కుమార్ రమేష్ ,మధుసూదన్, దేవసాని వాసుదేవ్, కోట కిషోర్, మల్లేశం. దేవసాని పోశెట్టి పద్మశాలి కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు

## మద్యం సేవించి కారుపైకి బైక్‌తో దూసుకెళ్లిన యువకుడు

రాంగ్ రూట్ లో బైక్ పై వచ్చిన యువకుడు

కారు పై భాగంలో కూర్చుండిపోయిన యువకుడు



**సామాన్యుడి అస్త్రం కొత్తపేట :** ఆలమూరు మండలం చొప్పెల్ల జాతీయ రహదారిపై ఒక యువకుడు రాంగ్ రూట్‌లో బైక్ నడుపుతూ, మద్యం మత్తులో అతివేగంగా వస్తున్న కారుపైకి దూసుకెళ్లాడు.?యువకుడు నడుపుతున్న బైక్ నేరుగా ఎదురుగా వస్తున్న కారును ఢీకొట్టడంతో, కారు ముందు భాగం (బానెట్, బంపర్) తీవ్రంగా ధ్వంసమైంది. ప్రమాద తీవ్రతకు బైక్ పూర్తిగా నుజ్జునుజ్జు అయి రోడ్డుపై పడిపోగా, బైక్ నడుపుతున్న యువకుడు కారు బానెట్‌పై, విండ్‌షీల్డ్ పగిలిన చోట కూర్చుండిపోయాడు.?ప్రమాదం జరిగిన సమయంలో యువకుడు మద్యం సేవించి ఉన్నాడని స్థానికులు తెలిపారు.రోడ్డుపై వాహనాలు రాకపోకలు నిలిచిపోగా, స్థానికులు మరియు ప్రయాణికులు వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు, అలాగే యువకుడి ఆరోగ్య పరిస్థితిపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

## ధర్మారం లో ఘనంగా కాకా వెంకటస్వామి జయంతి వేడుకలు

ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**సామాన్యుని అస్త్రం ధర్మారం :** దివంగత కాకా వెంకటస్వామి గారి జయంతి వేడుకలను ధర్మారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు ముఖ్య అతిథిగా హాజరై కాకా చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం మంత్రి అడ్లూరి మాట్లాడుతూ నిరంతరం పేదల అభ్యున్నతి కోసం పాటుపడిన మహనీయుడని కాకా సేవలను కొనియాడారు. ఆయన సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం కాకా జయంతిని అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. అనంతరం చౌరస్తాలో పేదలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కాక అభిమానులు పాల్గొన్నారు.

## వాగొడు రామన్నపల్లిలో పిడుగుపాటుతో మూగజీవి బలి



**సామాన్యుడి అస్త్రం ఇల్లంతకుంట :** ఇల్లందకుంట మండలం వాగొడు రామన్నపల్లి గ్రామంలో ఆదివారం సాయంత్రం వర్షం సమయంలో పిడుగు పడింది. ఈ ఘటనలో గ్రామానికి చెందిన రైతు చింతం శ్రీనివాస్కు చెందిన ఒక అవు పిడుగు బారినపడి మృతిచెందింది. పిడుగు పడడంతో గ్రామస్తులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. ఆవు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. ఈ ఘటనతో శ్రీనివాస్ కుటుంబం తీవ్రంగా విచారంలో మునిగిపోయింది. గ్రామ సర్పంచ్, స్థానిక నాయకులు ఘటన స్థలానికి వెళ్లి పరిస్థితిని పరిశీలించి బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పారు. అధికారులు పశుసంపద నష్టంపై నివేదిక సిద్ధం చేస్తున్నారు

## రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన నంచర్ల శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ కమిటీ చైర్మన్ మరియు సభ్యులు



**సామాన్యుడి అస్త్రం పెద్దపలి :** శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ కమిటీ చైర్మన్ బండి వెంకన్న ప్రధాన కార్యదర్శి హరి గోపాల్ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనారిటీ వికలాంగుల శాఖ మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్ ని ఈరోజు క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణమండపం కోసం వినతి పత్రం సమర్పించారు. దానికి సానుకూలంగా మంత్రి గారు స్పందించారు వారి వెంట పెగడపల్లి మండల మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు రంగు ప్రభాకర్ గౌడ్, కుంటాల లక్ష్మరాజం పాల్గొన్నారు.

# గుండె పోటుతో పేసా కమిటీ సెక్రటరీ సమరెడ్డి లక్ష్మీ గణేష్ మృతి కుటుంబం అంతా శోకసముద్రంలో మునిగింది

**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు పట్టణంలో శనివారం సాయంత్రం చోటు చేసుకున్న విషాదం స్థానికులను కలచివేసింది. హుకుంపేట మండలం డాలిగుమ్మడి గ్రామానికి చెందిన సమరెడ్డి లక్ష్మీ గణేష్ (39) గుండె పోటుతో హఠాత్తుగా మృతి చెందారు. పాడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాయంత్రం 3 గంటల సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. సడెన్ ఛాతి నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు, సహచరులు గణేష్‌ను వేగంగా ఆసుపత్రికి తరలించినప్పటికీ, అక్కడ వైద్యుల ప్రయత్నాలు విఫలమయ్యాయి. సమరెడ్డి గణేష్ గత కొంతకాలంగా పంచాయతీ పేసా కమిటీ సెక్రటరీగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకొని పరిష్కరించేందుకు కృషి చేసిన గణేష్, గ్రామాభివృద్ధి పట్ల అపారమైన ఆసక్తి కనబరిచేవారు. సాదాసీదా జీవనం గడిపిన ఆయన ఎప్పుడూ చిరునవ్వుతో సహాయం చేసే వ్యక్తిగా గుర్తింపు పొందారు. ప్రజా సేవలో ముందుండే గణేష్ మృతి వార్త తెలిసి మండల వ్యాప్తంగా తీవ్ర విషాదం అలుముకుంది. గణేష్‌కు భార్యతో పాటు ఇద్దరు చిన్నారులు ఉన్నారు ౹ పెద్దబాబు నాలుగేళ్లు, చిన్నపాప ఒక్క సంవత్సరం మాత్రమే. ఈ ఘటనతో భార్య తీవ్ర ఆవేదనలో మునిగిపోయింది. తండ్రిని కోల్పోయిన చిన్నారుల అమాయక ముఖాలు చూసి గ్రామస్తులందరూ కన్నీటిని ఆపుకోలేకపోతున్నారు. కుటుంబం అంతా కన్నీరు, నిస్పృహలో మునిగిపోయింది. డాలిగుమ్మడి గ్రామంలో గణేష్ మృతి వార్త తెలియగానే, పంచాయతీ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు



ఆయన ఇంటికి చేరుకుని సంతాపం వ్యక్తం చేశారు. పాడేరు, హుకుంపేట ప్రాంతాల ప్రజలు ఆయన మానవతా సేవలను స్మరించుకుంటున్నారు. "ప్రజల కోసం పోరాడిన ఒక నిజమైన సేవకుడిని కోల్పోయాం" అని గ్రామ పెద్దలు, పేసా కమిటీ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. సమరెడ్డి గణేష్ అంత్యక్రియలు ఆదివారం ఉదయం స్వగ్రామమైన డాలిగుమ్మడిలో ప్రభుత్వ మర్యాదలతో జరగనున్నాయి. స్థానికులు, అధికారులు, పేసా కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారు. ఈ అకాల మరణం పాడేరు ప్రాంతానికే కాకుండా మొత్తం అల్లూరి జిల్లాకు పెద్ద లోటు. ప్రజా సేవ పట్ల గణేష్ చూపిన అంకితభావం ఆయనను సజీవ స్ఫూర్తిగా



నిలిపిందని అందరూ భావిస్తున్నారు. ఆదివారం సాయంత్రం బంధుమిత్రుల సమక్షంలో ఆయన అంత్యక్రియలు ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు స్వగ్రామమైన డాలిగుమ్మడిలో ఘనంగా నిర్వహించబడ్డాయి. గ్రామస్తులు, బంధుమిత్రులు, సహచరులు, పేసా కమిటీ సభ్యులు మరియు అభిమానులు భారి సంఖ్యలో హాజరై నివాళులు అర్పించారు. గ్రామం అంతా శోకసంద్రంగా మారి కన్నీరు, శ్లోక సముద్రంలో మునిగిపోయింది.

# చట్టాలు అమలు కొరకు ఉద్యమం ఉధృతం చేయాలి.

**లికో -ఆర్డినేషన్ సమావేశంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ జాతీయ సలహాదారు పిలుపు.**

**సామాన్యుడి అస్త్రం జీలుగుమిల్లి:** ఆదివారం నాడు ఆదివాసీ సంక్షేమ పరిషత్, ఆదివాసి విద్యార్థి సంక్షేమ పరిషత్, ఆదివాసి టీచర్స్ అసోసియేషన్. ఆధ్వర్యంలో కోఆర్డినేషన్ మీటింగ్ జీలుగుమిల్లి మండలం సిరి వారి గూడెం లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆదివాసి సంక్షేమ పరిషత్ మరియు దాని యొక్క అనుబంధ సంఘాల జాతీయ సలహాదారు కొర్సా వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ ఆదివాసి షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసుల కోసం భారత రాజ్యాంగం కల్పించిన ప్రత్యేక హక్కులు చట్టాలను అమలు చేయటంలో పాలక ప్రభుత్వాలు ఏజెన్సీలో పనిచేస్తున్న అధికారులు అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఆదివాసులు రాజ్యాంగ చట్టాలు పటిష్టమల కోసం ఉద్యమించాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. రాజ్యాంగంలో కల్పించిన చట్టాల వలనే ఆదివాసులకు రక్షణ ఉంటుందని, ఆదివాసి చట్టాలు నీరుగారిపోతే హక్కులు అమలకు నోచుకోవని, సంవత్సరానికి ఇప్పటికే షెడ్యూల్ ప్రాంతంలో ప్రత్యేక ఆదివాసి చట్టాలు అమ్ముకుని నేర్చుకోక మైదాన ప్రాంతాల నుంచి నాన్ ట్రైబల్స్ అలసలు వచ్చి ఆదివాసి ప్రాంతాలను ఆక్రమించుకొని, భూములు కబ్జా చేసి వ్యాపారాలు వ్యవసాయలు చేసుకుంటున్నారని ఆయన అన్నారు. ఇవన్నీ కూడా 1/70 చట్టానికి విరుద్ధంగా జరుగుతున్నాయని తెలిసి కూడా ప్రభుత్వాలు అధికారులు అక్రమ కట్టడాలపై భూ కబ్జాలపై చర్యలు తీసుకోవడం లేదని ఆయన విమర్శించారు. ఆదివాసి ప్రాంతాల్లోని రిజర్వేషన్లను ప్రత్యేక హక్కులను పాలకులే గిరిజనయేతరులకు దోచిపెడుతున్నాయని విమర్శించారు. ఆదివాసి ప్రజలు రాజకీయ పార్టీల పేరుతోటి విభజించబడి ఉన్నారని ఆదివాసీలందరూ రాజకీయ పార్టీలు కతీతంగా ఐక్యంగా ఏకమై ఆదివాసి చట్టాల మరో కొరకు ఉద్యమాన్ని ఉధృతంగా చేయవలసిన



అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఆదివాసి ప్రజా ప్రతినిధులు కూడా ఆదివాసి చట్టాల అమలు కొరకు ఎటువంటి ప్రయత్నాలు చేయకపోవడం బాధాకరమని, ఆదివాసి రిజర్వేషన్లతోటి రాజకీయ పదవులు పొంది రాజ్యాంగ చట్టాలు విస్మరించి రాజకీయ పార్టీలకు తత్తులుగా పనిచేయటం సరికాదని, ఇప్పటికైనా ఆదివాసి ప్రజాప్రతినిధులు చట్టసభల్లో ఆదివాసి చట్టాలు పటిష్ట అమల కొరకు కృషి చేయవలసిన అవసరం ఉందని ఆయన కోరారు. అభివృద్ధి పేరుతో ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రాజెక్టులు, కర్మాగారాలు, పరిశ్రమలు నెలకొలపటం వలన ఆదివాసులు నిర్వాసితులుగా మారిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. అభివృద్ధి పేరుతో ఆదివాసిని బలి పశువులు చేయటం పాలకులకు సరికాదని. ఆదివాసి ప్రజానీకం కూడా ఓట్లు వేసి గెలిపించిన ప్రజాప్రతినిధులను ప్రశ్నించవలసిన అవసరం ఉందని ఆయన తెలియజేశారు. ఆదివాసీలు విద్య ఉద్యోగ రాజకీయ రంగాల్లో రాణించాలని, అమలకు నోచుకోని రాజ్యాంగ చట్టాలపై అవగాహన పెంపొందించుకొని ప్రతి గూడెంలో ఆదివాసులను చైతన్య పరచవలసిన అవసరం ఉందని ఆయన ఆదివాసులకు తెలియజేశారు. 1/70 చట్టం, పేసా చట్టం ఇతర ఆదివాసి చట్టాలను పటిష్టంగాఅమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కాకి మధు, కుంజా శ్రీను తెలంగాణ అధ్యక్షులు కల్లూరి జయబాబు, ఏటిపి ఆంధ్ర ప్రదేశ్ గౌరవ అధ్యక్షులు తెల్లం రాములు, నాయకులు తెలంగాణ నాయకులు తెలంగాణా నాయకులు దాట్ల నాగేశ్వరావు, పాపారావు, రాజేష్, కృష్ణ, కుమార్ స్వామి, ఏలూరు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కొమరం వెంకటేశ్వర్లు కుంజం కృష్ణంరాజు, తెల్లం లక్ష్మణ్, రవ్వ బసవరాజు, పొట్ట కామరాజు, నరం శంకర్ రావు, పూసం శ్రీను, పూనెం వెంకటేష్, తెల్లం ప్రసాద్, చిర్రి వెంకటేష్. తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ అసోసియేషన్ ఎన్నిక

**మండల అధ్యక్షులుగా గుడ్ల వెంకటేశ్వర్లు ఏకగ్రీవం**

**సామాన్యుడి అస్త్రం వైరా :** ఏన్కూరు మండలం మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులుగా గుడ్ల వెంకటేశ్వరరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం ఏన్కూర్ లో సంఘం గౌరవ అధ్యక్షులు బస్మాంగి నాగేశ్వరరావు గారి అధ్యక్షతన ఏనుకూరు మెడికల్ అసోసియేషన్ మండల మహాసభ ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులు గుడ్ల వెంకటేశ్వరావు మాట్లాడుతూ మండలంలోనీ మొత్తం మెడికల్ షాపులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని, ప్రజలకు నాణ్యమైన మందులు అందించే దానికోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని కోరారు. ఎక్కువ డిస్కౌంట్ వస్తుందని నాణ్యతలేని మందులను ప్రజలు కొనుగోలు చేయడం వల్ల ప్రజల ఆరోగ్యాలు దెబ్బతినే అవకాశం ఉందని నాణ్యమైన మందులను కస్టమర్లు అడిగి తీసుకోవాలని ఆయన అన్నారు. అదేవిధంగా మెడికల్ అసోసియేషన్ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రజలకు ఉపయోగపడే విధంగా మెడికల్ క్యాంపులు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కమిటీ ఏకగ్రీవంగా తీర్మానం



చేయడం జరిగింధని పేర్కొన్నారు. ఈ సమావేశానికి ఏన్కూర్, జన్నారం, నాచారం, బిఆర్ పురం, తిమ్మారావుపేట గ్రామాలకు చెందిన మెడికల్ షాప్ యజమానులు హాజరయ్యారు. గౌరవ అధ్యక్షులుగా బస్మాంగి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా పాలెపు పాపారావు, కోశాధికారిగా దొడ్డ శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులుగా జవ్వాజి శ్రీనివాసరావు, కోపిల రామారావు, షేక్ హుస్సేనుద్దీన్, షేక్ అన్వర్, లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి. మోహన్, బి. శ్రీనివాసరావు, వంశీకృష్ణ, షేక్ పెంటు సాహెబ్, షేక్ జానీ, తుమ్మలపల్లి మధు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాక వెంకటస్వామి జయంతి




**సామాన్యుడి అస్త్రం పెగడపల్లి:** మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ కేంద్ర మంత్రి స్వర్గీయ గడ్డం కాకా వెంకటస్వామి 95వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారులి ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర మంత్రిగా 70 వేల మంది పేదలకు హైదరాబాద్ సిటీలో ఇండ్ల నిర్మాణం కోసం భూమి పంపిణీ చేయించిన ఘనత వెంకటస్వామిదని లక్షలాది కార్మికులకు ఉపాధి కల్పించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాముల గౌడ్ , వైస్ చైర్మన్ నాయకులు ముదిగంటి పవన్ రెడ్డి హైలేని వంశీధర్ రావు ఎడ్ల శ్యామ్ సుందర్ రెడ్డి బొడ్డు రమేష్ పుల్కం జలపతి నీరటి రాజ్ కుమార్ ముంజ మైపాల్ గౌడ్ పలువురు నాయకులు పాల్గొన్నారు

## మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే బండారు సత్యనందరావు....



**సామాన్యుడి అస్త్రం కొత్తపేట :** కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆదివారం కొత్తపేట నుంచి రావులపాలెం వెళ్లే మార్గంలో ఏనుగుమహల్ వద్ద ఒక వాహనం ప్రమాదానికి గురవడం గమనించి తన కాన్వాయ్ ను ఆపారు. ప్రమాదానికి గురై ఆపదలో ఉన్న వ్యక్తిని చూసి చలించిపోయారు. వెంటనే ఫోన్ లో సంప్రదించి అంబులెన్స్ ని రప్పించి క్షతగాత్రున్ని తానే దగ్గరుండి ఆసుపత్రికి పంపించారు. అలాగే వైద్య సిబ్బందితో ఫోన్లో మాట్లాడి క్షతగాత్రునికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

## తోట మాణిక్యమ్మకు నివాళులర్పించిన మంత్రి తుమ్మల



**సామాన్యుడు అస్త్రం వైరా :** ఏన్కూర్: మండల పరిధిలోని నాచారం గ్రామానికి చెందిన తోట మాణిక్యమ్మ ఇటీవల మృతి చెందడం జరిగింది. ఆదివారం మాణిక్యం దిశ దిన కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ నాగేశ్వరరావు మాణిక్యమ్మ చిత్రపటానికి పూలమాలవేసి మంత్రి తుమ్మల నివాళులర్పించారు. మాణిక్యమ్మ భర్త, తోట వెంకటేశ్వరరావు గతంలో మృతి చెందడం జరిగింది దివంగత తోట వెంకటేశ్వరరావు కుటుంబంతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు మంచి సంబంధాలు ఉన్నాయి. తోట వెంకటేశ్వరరావు, మాణిక్యమ్మ దంపతులు ఇద్దరు మృతి చెందటం తనను ఎంతో కలిచివేసిందని మంత్రి తుమ్మల అన్నారు. అనంతరం మాణిక్యమ్మ కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, గుత్తా వెంకటేశ్వరరావు, మేడ ధర్మారావు, శోభన్ నాయక్, తదితరులు ఉన్నారు.

## భీంపెల్లి గ్రామ రహదారి ప్రజలకు తలనొప్పిగా మారింది



**సామాన్యుడి అస్త్రం కమలాపూర్ :** కమలాపూర్ మండలంలోని భీంపెల్లి గ్రామం 2వ వార్డు మరియు 3వ వార్డును కలిపే సీసీ రోడ్డు గత ప్రభుత్వ కాలంలో పూర్తిగా నిర్మించకపోవడంతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మిగతా భాగం ఇంకా మట్టి రహదారిగానే ఉండడంతో, వర్షాలు కురిసినప్పుడల్లా ఆ రోడ్డు గుంతలతో నిండిపోయి ప్రమాదకరంగా మారింది. దీని కారణంగా పాదాచారులు, ద్విచక్ర వాహనదారులు నిత్యం ప్రమాద భయంతో ప్రయాణం చేస్తున్నారు. "ఆదమరిస్తే అంతే" అన్నట్టుగా పరిస్థితి మారిందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహదారి మరమ్మతులకు అధికారులు వెంటనే స్పందించాలని, గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## పిడుగు బాధితుల యోగక్షేమాలు తెలుసుకున్న ఎమ్మెల్యే

**నేనున్ననాని మరోసారి ఇచ్చిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్**




**సామాన్యుడి అస్త్రం వైరా :** వైరా నియోజకవర్గ జూలూరుపాడు మండలంలో ఎలకలోడు గ్రామం నందు నిన్న సాయంత్రం వర్షానికి పిడుగు పడి ముగ్గురు బాధితులు గాయం అయ్యి హాస్పిటల్ కి తీసుకెళ్లిన గ్రామ ప్రజలు విషయం తెలుసుకొని వారిని కొత్తగూడెం గవర్నమెంట్ హాస్పిటల్ కి వెళ్లి వారిని పరామర్శించి వారికి ధైర్యం చెప్పి,అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకుంటాదని హామీ ఇచ్చిన వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ గారు ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షుడు అల్లాడి నరసింహారావు, జూలూరుపాడు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్,మాలోతు విగ్నేష్,మండల ఉపాధ్యక్షుడు లచ్చు నాయక్,పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మార్పు కోసం మాట్లాడాలి.. మహిళా శక్తి చాటాలి



"మీరు మార్పు కోరుకుంటున్నారా? లింగ అసమానతలను ఛేదించాలనుకుంటున్నారా? అయితే మౌనంగా ఉండకండి. నోరు విప్పి మీ భావాలను పంచుకోండి. వివిధ వేదికల్లో, సోషల్ మీడియాలో మీ సొంత అనుభవాలను, కథనాలను, ఎదుర్కొంటున్న ఇబ్బందులను, సాధించిన విజయాలను పంచుకోండి. ఇది మీరు కోరుకున్న సామాజిక మార్పునకు దోహదం చేస్తుంది" అంటున్నారు ప్రముఖ బాలీవుడ్ నటి, నిర్మాత, పర్యావరణ వేత్త దియా మీర్జా. ఇటీవల జరిగిన ఫ్యాబులస్ ఓవర్ ఫోర్టీ ఫెస్టివల్‌లో ఆమె లింగ భేదాలను ఛేదించడంలో మహిళా శక్తి గురించి అనేక విషయాలను వెల్లడించారు. ఫ్యాబులస్ ఓవర్ ఫోర్టీ ఫెస్టివల్ అనేది ఇండియాలో మొదటి మెనోపాజ్ వెల్‌నెస్ ఫెస్టివల్. అతి పెద్ద మహిళా ప్లాటఫారమ్ నడుపుతున్న విజనరీ షైలి చోప్రా దీనికి నేతృత్వం వహించగా అనేకమంది మహిళలు పాల్గొని తమ భావాలను వ్యక్త పరిచారు. ముఖ్యంగా 40 ఏళ్లు పైబడిన మహిళలు ఇందులో పాల్గొని మిడ్‌లైఫ్, మెనోపాజ్ సమస్యలు, వెల్‌నెస్, కథలను స్పాట్‌లైట్‌లోకి తీసుకురావడం ద్వారా సామాజిక మార్పును కోరుకుంటారు. దియామీర్జా కూడా ఇందులో పాల్గొని తన వ్యక్తిగత, వృత్తిపరమైన కథనాలను పంచుకున్నారు. మిస్ ఇండియా రన్నర్-అప్ అండ్ మిస్ ఏషియా పసిఫిక్ 2000 సంవత్సరంలో, ఫెమినా మిస్ ఇండియా బ్యూటీ పేజెంట్‌లో రెండవ రన్నర్- అప్‌గా నిలిచాను. అదే సంవత్సరం మిస్ ఏషియా పసిఫిక్ టైటిల్‌ను గెలుచుకున్న. ఈ సక్సెస్ నాకు బాలీవుడ్‌లో అడుగు పెట్టడానికి అవకాశం కల్పించింది. దీంతో 2001లో 'రెహనా హై తేరే దిల్ మే' సినిమాతో యాక్టింగ్ జర్నీని ప్రారంభించాను. ఇది నాకు మంచి గుర్తింపు తెచ్చి పెట్టింది. వైల్డ్ డాగ్ (2000), కాఫిర్ (2020), గ్రే (2022) వంటి సినిమాలు, మరికొన్ని వెబ్ సిరీస్‌లలో నటించాను. ఇవి నాలోని నటనా సామర్థ్యాన్ని, విభిన్న పాత్రలను పోషించగలననే నమ్మకాన్ని నింపాయి. మహిళలు తమ సొంత కథలను, కథనాలను, విజయ గాథలను సమాజానికి చెప్పడం, చర్చించడం ద్వారా సామాజిక మార్పును తీసుకురావచ్చు. నేను నా నిర్మాణ సంస్థ బోర్న్ ఫ్రీ ఎంటర్‌టైన్‌మెంట్ ద్వారా కాఫిర్ వంటి మహిళా-కేంద్రిత కథలను నిర్మించడం ద్వారా లింగ అసమానతలు, ముఖ్యంగా మహిళల సమస్యలు, మానవ సంబంధాలు, యుద్ధ ప్రభావాలు చర్చించాను. అది సమాజాన్ని ఆలోచింపజేసింది. సినీ పరిశ్రమలో పురుషాధిక్యత ఎక్కువ. కెరీర్ ప్రారంభంలో నా స్థానాన్ని కాపాడుకోవడానికి అనేక సవాళ్లను ఎదుర్కొన్నాను. ఇదంతా నేను మౌనంగా, నోర్మూసుకొని ఉండటంవల్ల సాధ్యం కాలేదు. అందరితో సమస్యలను పంచుకున్నాను. పరిష్కారాలను ఆలోచించాను. సక్సెస్ సాధించాను. తర్వాత నిర్మాతగా, నటిగా సామాజిక సమస్యలపై దృష్టి సారించే కథలను ఎంచుకోవడంలోనూ విజయం సాధించాను. ఇప్పటికే నేను చెప్పేదేంటంటే.. మహిళలు తమ స్వీయ కథనాలను, కథలను, సమస్యలను సమాజంతో పంచుకోండి. సమాలోచన చేయండి. తద్వారా సమాజంలో లింగ సమానత్వం, సామాజిక న్యాయం కోసం పోరాడగలిగే మార్గం, శక్తి రెండూ ఏర్పడతాయి. నేను అదే చేశాను.

# లవంగాల పొడిని పాలలో కలిపి తాగితే..



సరికాని ఆహారపు అలవాట్లు కడుపు నొప్పికి కారణమవుతాయి. ఉదయాన్నే మీ కడుపుని శుభ్రం చేయకపోవడం వల్ల రోజంతా అసౌకర్యం కలుగుతుంది. అటువంటి పరిస్థితిలో మీరు మీ కడుపుని శుభ్రం చేసుకోవడానికి కొన్ని సహజ ఇంటి నివారణలు అద్భుతంగా పనిచేస్తాయి. ఇందుకోసం ప్రతిరోజూ రాత్రిపూట గోరు వెచ్చని పాలు తాగడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. దీంతో మలబద్ధకం, అజీర్ణం, ఆమ్లత్వం వంటి సమస్యలు తగ్గుతాయి. అయితే, పాలలో వంటింట్లో లభించే ఒక మసాలా పదార్థాన్ని కలిపితే అది మరింత ప్రయోజనకరంగా ఉంటుందని చెబుతున్నారు. లవంగాల పొడిని పాలలో కలిపి తాగితే షాకింగ్ ఫలితాలు ఉంటాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. లవంగం పాలు తాగడం వల్ల శరీరంలోని రక్తపోటు స్థాయి అదుపులో ఉంటుంది. రక్తపోటును నియంత్రించే లక్షణాలు లవంగాల్లో ఉన్నాయి. అందుకే బీపీ రోగులు లవంగాల పాలు తాగాలని నిపుణులు చెబుతున్నారు. లవంగాల పాలు తాగితే జీర్ణవ్యవస్థను బలపడుతుంది. పొట్టను శుభ్రపరచడంలో లవంగాలు సాయపడతాయి. లవంగం పొడిని పాలలో కలిపి తాగితే జీవ క్రియ వేగవంతం అవుతుంది. లవంగం పాలు తాగటం వల్ల బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఈ పాలు తాగటం వల్ల పెద్దపేగును శుద్దిచేసి జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. లవంగం పాలు తాగితే దంతాలు, ఎముకలు బలపడతాయి. పంటి నొప్పి, నోటి దుర్వాసన, వాపు నుండి ఉపశమనం కలిగిస్తాయి. పంటి నొప్పి, చిగుళ్ళ వాపు, నోటి దుర్వాసన మొదలైన సమస్యల నుంచి దూరం చేస్తుంది. ఉదయం మీ కడుపు సరిగ్గా శుభ్రం కాకపోతే, రాత్రిపూట లవంగాలతో కలిపిన పాలు త్రాగండి. ఇది మీ నిద్రను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం వంటి సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. ఇందుకోసం ఒక గ్లాసు గోరువెచ్చని పాలలో ఒక లవంగాన్ని వేసి బాగా మరిగించి, త్రాగడం వల్ల కడుపుకు ప్రయోజనకరంగా ఉంటుంది. లవంగాల పొడి కలిపిన పాలలో కార్మినేటివ్, స్టిమ్యులెంట్ పదార్థాలు ఉంటాయి. ఇవి బీపిని అదుపులో ఉంచుతాయి. అలసటగా ఉన్నప్పుడు ఓ కప్పు లవంగాల పొడి కలిపిన పాలు తాగితే బద్దకం, అలసట, నీరసం అన్ని క్షణాల్లో మాయమవుతాయి. లవంగాలలో ఉండే కాల్షియం పంటి నొప్పి, నోటి దుర్వాసన, వాపు నుండి ఉపశమనం కలిగిస్తుంది. లవంగం పొడి కలిపిన పాలు తాగితే జీర్ణవ్యవస్థను బలపడుతుంది. పొట్టను శుభ్రపరచడంలో లవంగాలు సాయపడతాయి. ముఖ్యంగా లవంగం పాలు పురుషుల్లో సంతానోత్పత్తికి స్టామినా బూస్టర్‌గా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు.

## మందులో కూల్‌డ్రింక్, సోడా కలిపి తాగితే ఇంత డేంజరా?



ఆల్కహాల్‌ను సోడా, కూల్‌డ్రింక్ లేదా ఎనర్జీ డ్రింక్స్‌తో కలిపి తాగడం ఆరోగ్యానికి అత్యంత ప్రమాదకరం. ఈ మిశ్రమాలు శరీరం ఆల్కహాల్‌ను వేగంగా గ్రహించేలా చేసి, త్వరగా మత్తుకు గురిచేస్తాయి. డీహైడ్రేషన్, అలసట, రక్తంలో చక్కెర, కెఫిన్ స్థాయిలను పెంచుతాయి. వైన్ నిపుణురాలు సోనమ్ హాలండ్ ఈ అలవాట్ల వల్ల కలిగే తీవ్ర నష్టాలను వివరించారు. ఎలా తాగినా ఆల్కహాల్ ఆరోగ్యానికి హానికరం. కానీ కొన్నిసార్లు దానిని కొన్ని పదార్థాలతో కలిపి తాగితే అది మరింత ప్రమాదకరంగా మారుతుంది. ముఖ్యంగా విస్కీ, వోడ్కాను సోడా లేదా కూల్ డ్రింక్ వంటి ఎరేటెడ్ పానీయాలతో కలిపినప్పుడు అది ఆరోగ్యానికి మరింత హాని కలిగిస్తుందని వైన్ నిపుణురాలు సోనమ్ హాలండ్ అంటున్నారు. ప్రజలు తరచుగా ఆల్కహాల్ డ్రింక్స్‌తో తప్పు మిక్సర్‌లను ఉపయోగిస్తారు. ఈ కలయికలు అనేక విధాలుగా హాని కలిగిస్తాయని ఆమె అన్నారు. ఒక డ్రింక్‌ను మరొక డ్రింక్‌తో కలపడం వల్ల దాని ప్రభావం మారుతుంది. ఈ అలవాటు కొన్నిసార్లు శరీరానికి సమస్యలను సృష్టిస్తుంది. ఉబ్బరం, అలసట లేదా మరుసటి రోజు కూడా ఆ ప్రభావం ఉంటుంది. కూల్‌డ్రింక్ లేదా సోడాను విస్కీ, వోడ్కాతో కలపడం వల్ల కలిగే నష్టాల గురించి సోనమ్ హాలండ్ వివరించారు. కూల్‌డ్రింక్, సోడా, ఎనర్జీ డ్రింక్స్‌ను విస్కీ, వోడ్కాతో కలిపినప్పుడు అవి శరీరం ఆల్కహాల్‌ను వేగంగా గ్రహించేలా చేస్తాయి. ఈ కలయికను తీసుకున్నప్పుడు, అది త్వరగా రక్తంలో కరిగిపోతుంది. ఆల్కహాల్ ప్రభావాలు చాలా వేగంగా స్పష్టంగా కనిపిస్తుందని ఆమె తెలిపారు. నిజానికి కార్బొనేషన్ వల్ల ఆల్కహాల్ శరీరంలోకి శోషించబడటానికి ఒత్తిడి ఏర్పడుతుంది. దీనివల్ల ఆల్కహాల్ వేగంగా కరిగి శరీరానికి వేగంగా చేరుతుంది. ఫలితంగా శరీరం మరింత డీహైడ్రేషన్‌కు గురవుతుంది. మరుసటి రోజు మీరు మరింత అలసిపోయినట్లు అనిపించవచ్చు. విస్కీ, వోడ్కా, కోలా, సోడా లేదా ఎనర్జీ డ్రింక్స్ తో కలిపినప్పుడు అవి పానీయాన్ని గట్టిపరుస్తాయి. ఈ అలవాటు మరింత హానికరం. ఇది శరీరంలో చక్కెర, కెఫిన్ మొత్తాన్ని పెంచుతుంది, ఇది మిమ్మల్ని అలసిపోయేలా చేస్తుందని కూడా వెల్లడించారు.

# పిల్లలు భద్రం..! ఆ మందులపై కేంద్రం హెచ్చరిక



దీని అర్థం పిల్లల మరణాలకు ఔషధంతో నేరుగా సంబంధం లేదు, కానీ పిల్లల భద్రతకు ఈ హెచ్చరిక చాలా ముఖ్యమైనది. చాలా సందర్భాల్లో ఎలాంటి మందులు వాడకుండానే దగ్గు సమస్య దానంతట అదే తగ్గిపోతుంది. అందువల్ల రెండేళ్లలోపు చిన్నారులకు దగ్గు, జలుబు మందులు రాయడంకానీ, ఇవ్వడంకానీ చేయకూడదు. సాధారణంగా ఇలాంటివి 5 ఏళ్లలోపు చిన్నారులకు సిఫార్సు చేయరు. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఇటీవల ఒక ముఖ్యమైన ఆరోగ్య హెచ్చరిక జారీ చేసింది. రెండు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు ఎట్టి పరిస్థితుల్లోనూ దగ్గు సిరప్‌లు ఇవ్వకూడదని స్పష్టంగా పేర్కొంది. మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో దగ్గు సిరప్ వల్ల 11 మంది పిల్లలు మరణించినట్లు వార్తలు రావడంతో కేంద్రం ఇటువంటి హెచ్చరిక జారీ చేసింది. రెండేళ్లలోపు చిన్నారులకు దగ్గు, జలుబు మందులు సూచించడంకానీ, ఇవ్వడంకానీ చేయకూడదని ఆదేశిస్తూ రాష్ట్ర ప్రభుత్వాలకు నిర్దేశించింది. ఈమేరకు కేంద్ర వైద్యఆరోగ్యశాఖ శుక్రవారం అన్ని రాష్ట్రాల వైద్యారోగ్య సేవల డైరెక్టర్లకు లేఖలు రాసింది. పరీక్షించిన నమూనాలలో మూత్రపిండాలకు హాని కలిగించే విషపూరిత రసాయనాలు ఏవీ కనుగొనబడలేదని ఆరోగ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది. దీని అర్థం పిల్లల మరణాలకు ఔషధంతో నేరుగా సంబంధం లేదు, కానీ పిల్లల భద్రతకు ఈ హెచ్చరిక చాలా ముఖ్యమైనది. చాలా సందర్భాల్లో ఎలాంటి మందులు వాడకుండానే దగ్గు సమస్య దానంతట అదే తగ్గిపోతుంది. అందువల్ల రెండేళ్లలోపు చిన్నారులకు దగ్గు, జలుబు మందులు రాయడంకానీ, ఇవ్వడంకానీ చేయకూడదు. సాధారణంగా ఇలాంటివి 5 ఏళ్లలోపు చిన్నారులకు సిఫార్సు చేయరు. అంతకుమించిన వయసు వారికి ఇలాంటి మందులు వాడేట్లయితే తప్పనిసరిగా ఔషధ ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని ఎంత మోతాదు ఎంతకాలం ఇవ్వాలన్న విషయంలో నిబంధనలు పాటించాలని కేంద్రం తన లేఖలో పేర్కొంది.

# పీరియడ్స్ తర్వాత ఇలా జరుగుతుందా?



సాధారణంగా అమ్మాయిలకు 3 నుంచి 5 రోజులపాటు ప్రతి నెలా పీరియడ్స్ ప్రక్రియ కొనసాగుతుంది. ఆ తర్వాత రక్తస్రావం ఆగిపోతుంది. కానీ తెల్లటి ఉత్సర్గ (ల్యూకోరియా) వస్తుంది. ఇది ప్రతి ఒక్కరిలో కనిపించే సహజ ప్రక్రియ. ఎందుకంటే ఇది యోనిని శుభ్రం చేయడానికి, ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. అమ్మాయిల్లో పీరియడ్స్ సాధారణం. ఈ ప్రక్రియ ప్రతి నెలా జరుగుతుంది. ఇది ఒక నిర్దిష్ట వయస్సు వచ్చే వరకు కొనసాగుతుంది. సాధారణంగా 3 నుంచి 5 రోజులపాటు ఈ ప్రక్రియ కొనసాగుతుంది. ఆ తర్వాత రక్తస్రావం ఆగిపోతుంది. కానీ తెల్లటి ఉత్సర్గ (ల్యూకోరియా) వస్తుంది. ఇది ప్రతి ఒక్కరిలో కనిపించే సహజ ప్రక్రియ. ఎందుకంటే ఇది యోనిని శుభ్రం చేయడానికి, ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. కానీ కొంతమందిలో ఇది అధికంగా వెలువడుతుంది. మరికొందరిలో ఇది దుర్వాసన కూడా కలిగిస్తుంది. అటువంటి లక్షణం కనిపించినప్పుడు విస్మరించకూడదు. ఇవి ఒక రకమైన అసాధారణ లక్షణం. కాబట్టి పీరియడ్స్ తర్వాత తెల్లటి ఉత్సర్గ అధికంగా కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి. నిజానానికి పీరియడ్స్ తర్వాత తెల్లటి ఉత్సర్గం ఒక రకమైన ఇన్ఫెక్షన్‌కు సంకేతం అని గైనకాలజిస్టులు అంటున్నారు. దీనిని నివారించడానికి మహిళలు ఎల్లప్పుడూ శుభ్రమైన లోదుస్తులను ధరించడం, వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడం వంటి కొన్ని అలవాట్లను అలవర్చుకోవాలి. వీటన్నిటితో పాటు, కొన్ని ఇంటి నివారణలను కూడా ప్రయత్నించవచ్చు. సాధారణంగా పీరియడ్స్ తర్వాత, ఈస్ట్రోజెన్ స్థాయిలు పెరుగుతాయి. దీని వలన గర్భాశయంలో మరింత శ్లేష్మం ఉత్పత్తి అవుతుంది. ఇది తెల్లటి ఉత్సర్గ పెరుగుదలకు దారితీస్తుంది. అండోత్సర్గము సమీపిస్తున్న కొద్దీ ఉత్సర్గం మరింత పెరగవచ్చు. ఇది తెలుపు, క్రీము రంగులో ఉండవచ్చు. పీరియడ్స్ తర్వాత, అండం పరిపక్వం చెందడం ప్రారంభించినప్పుడు కొన్ని రోజుల పాటు తెల్లటి ఉత్సర్గ ఉండవచ్చు. కానీ పీరియడ్స్ తర్వాత తెల్లటి ఉత్సర్గం ఉండటం సాధారణమా కాదా? అనే సందేహం చాలా మందికి ఉంటుంది. అండోత్సర్గము సమయంలో పీరియడ్స్ ప్రారంభానికి ముందు తెల్లటి ఉత్సర్గం కనిపించడం ప్రతి ఒక్కరిలో జరుగుతుంది. కానీ ఇది దురద, దుర్వాసన కలిగి ఉంటే విస్మరించకూడదు.

